రవీంద్ర వార్త
DAILY REPORT
www.dailyreporttelugu.in
బుధవారం | 10.12.2025 సంపుటి: 02 సంచిక: 66 పేజీలు: 04 ఎడిటర్: బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ వెల: రూ.5–00

## చందానగర్‌లో విజయ్ దివాస్



3 లో



- 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగడమే లక్ష్యం
- గ్లోబల్ సమ్మిట్ ముగింపు వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి

# అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు

## ఆ దిశగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాం

**హైదరాబాద్ డైలీ రిపోర్ట్ వార్త, డిసెంబర్ 09;** తెలంగాణ చైతన్యవంతమైన నేల అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేలా 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' డాక్యుమెంట్ రూపొందించినట్లు తెలిపారు. గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకలో ప్రసంగిస్తూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాలవారిని సంప్రదించి పేదలు, రైతులు, వ్యాపారులు, యువతకు అభివృద్ధి ఫలాలు దక్కేలా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఆనంద్ మహీంద్ర, చిరంజీవి, దువ్వూరి సుబ్బారావు పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రికార్డు స్థాయిలో ఒప్పందాలు జరిగాయి. సమిట్ రెండురోజుల్లో కలిపి మొత్తం రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు వివిధ కంపెనీలు, పరిశ్రమలు ప్రభుత్వంలో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. ఇప్పటి వరకు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్ పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.

### భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి :

రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకు వచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

### రూ.2.96 లక్షల కోట్ల ఒప్పందాలు :

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు ఇప్పటివరకు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్ ఇండియా పెట్టనుంది.



## ఆదర్శ గ్రామంగా మారుస్తా..

- పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే తన ధ్యేయం
- ఇంద్రకరణ్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శాంకరి రాజు -అనిత
- గ్రామంలో ఇంటింటి ప్రచారం

2



## ఎన్నికల నియమావళి తూచా తప్పక పాటించాలి: ఎస్సై

3 లో

www.dailyreporttelugu.in
రవీంద్ర వార్త
DAILY REPORT

బుధవారం | హైదరాబాద్
10-12-2025
www. dailyreporttelugu.in





# ఆదర్శ గ్రామంగా.. తీర్చిదిద్దుతా



- పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే తన ధ్యేయం
- ఇంద్రకరణ్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శాంకరి రాజు -అనిత









**డైలీ రిపోర్ట్ వార్త, డిసెంబర్ 09 :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఆశీర్వాదం చేసి సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ, ప్రజల సేవకురాలిగా పనిచేస్తానని ఇంద్రకరణ్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శాంకరి రాజు అనిత తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇంద్రకరణ్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ బలపరిచిన కుమ్మరి తో అనూష (మహేష్) కలిసి ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు మద్దతు ఇస్తే ఇంద్రకరణ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే తన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కరించడానికి అత్యంత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ ను బలపరిచిన కుమ్మరి తో అనూష (మహేష్) విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, అందరికీ చేదోడువాదోడుగా పనిచేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని అభ్యర్థులందరిని ఓటు వేసి గెలిపించాలని, తమ గెలుపుకోసం శ్రేయోభిలాషులు, ఓటర్లు సహకరించాలని ఆమె కోరారు.

## ఫ్యూచర్ సిటీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి

# సౌకర్యాలు కల్పిస్తాం

### గ్లోబల్ సమిట్‌తో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పలువురు సినీ ప్రముఖులు

### చర్చలో పాల్గొన్న అల్లు అరవింద్, సురేశ్‌బాబు, దిల్‌రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి



**హైదరాబాద్, డైలీ రివపోర్ట్ వార్త;**
భారత్ ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నటులు జెనీలియా, అక్కినేని అమల, డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు.

**స్థానికులకు శిక్షణ ఇవ్వాలి:**

రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సినీ ప్రముఖులకు వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని వారికి సీఎం సూచించారు. స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు అగ్ర కథానాయకుడు చిరంజీవి కలిశారు. ఆయన గ్లోబల్ సమిట్ వద్దకు హెలికాప్టర్‌లో వచ్చారు.ఫిల్మ్ స్టూడియో నిర్మాణం : ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ముందుకు వచ్చారని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రపంచస్థాయి సినిమా స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చలు జరిపారని వెల్లడించారు. ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చేవారిని తెలంగాణ ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తోందన్న మంత్రి కోమటిరెడ్డి చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన సినీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.

**సీఎం రేవంత్ బీజీ బీజీగా:**

గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు రికార్డుస్థాయిలో ఒప్పందాలు కుదురుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వంతో వివిధ కంపెనీలు, పరిశ్రమలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు అమితాసక్తిని చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు.




# చందానగర్ డివిజన్ లో ఘనంగా విజయ్ దివాస్

■ **మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**

**శేరిలింగంపల్లి, డైలీ రిపోర్ట్ వార్త డిసెంబర్ 09:** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో విజయ్ దివాస్ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ ఛైర్మన్ సామ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా... పార్నంది శ్రీకాంత్, వాలా హరీష్, సంగారెడ్డి, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, రామ కృష్ణ గౌడ్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ తల్లి, కె.సి.ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, తెలంగాణ ఏర్పాటు విజయానికి సూచికగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు.

సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి, శ్రీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విజయ్ దివాస్ చరిత్రలో నిలిచిపోయే రోజు అన్నారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే కేసీఆర్ 11 రోజుల దీక్ష డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ గారి ఆమరణ నిరాహార



దీక్ష వలన ఒక రూపం వచ్చిందని పేర్కొన్నారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును గా గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రకాష్, సలీం, బల్ రాజ్, బాబు మల్లేష్, రాజు, గణేష్‌రెడ్డి, గౌస్, వంశీ, శ్రీను, శివ, సునీత, శభనా, అనంత రెడ్డి, మలేష్, గిరి, అష్రాఫ్, నగేష్ రెడ్డి, బాబా, జె. వి.రావు, దొంతి చిన్న, రాజ్ కుమార్, గిరి, ఉపేందర్, సుమారు 150 మంది పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలి:ఎస్సై

**డైలీ రిపోర్ట్ వార్త డిసెంబర్ 09;** ఈ నెల 14వ తేదీన జరగబోయే 2వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం జారీ చేసిన నియమనిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ మంగళవారం పలు గ్రామాలలో తిరిగి అభ్యర్థులకు, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏ పార్టీ అభ్యర్థి అయిన ప్రచారంలో భాగంగా కులమతాలకు పరస్పర ద్వేష భావం కలిగించొద్దని, ఎన్నికల ప్రచారానికి దేవాలయాలు మసీదులు చర్చి లాంటి వాటిని వాడుకొనరాదని, ఊరేగింపులు, ర్యాలీలు సమావేశాలు నిర్వహించేందుకు మండల తహశీల్దార్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అలాగే సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా సరే ఏదైనా పార్టీని, వ్యక్తులకు గాని కించపరిచే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రామపాలన అధికారుల కమిటీ ఏర్పాటు

**డైలీ రిపోర్ట్ వార్త డిసెంబర్ 09:** విఆర్వో వ్యవస్థ రద్దు అనంతరం వారి స్థానంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల వివిధ గ్రామాల క్లస్టర్ ల వారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామ పాలన అధికారులు తమ సమస్యల పరిష్కారం కోసం,అందరూ ఏకతాటిపై ఉండాలనే ఉద్యేశంతో మంగళవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని గ్రామ పాలన అధికారుల కమిటీ వేయడం జరిగింది,కమిటీ అధ్యక్షుడిగా కె.మల్లన్న,ఉపాధ్యక్షుడిగా ఎండీ.మోహినోద్దీన్,యం. సంజీవ్(ప్రధాన కార్యదర్శి),ఎన్.దశరథ్(కోశాధికారి), అస్రబీ(సహాయ కార్యదర్శి),కమిటీ సభ్యులుగా బి.విక్రమ్, పి.మొగులయ్య,ఎన్.పండరి తదితరులను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా తమ కమిటీ వివరాలను తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్‌కు తెలియజేశారు.



# ఓటు.. ఓ వజ్రాయుధం

సందర్భం




“సార్..! ప్రజాస్వామ్యం మరియు ఎన్నికల ప్రక్రియ పై మాకు అపార నమ్మకం, గౌరవం, ఆరాధనా భావం ఉన్నాయి. మా ఊరి సర్పంచ్ పదవి ని ఎవరో.. అలా.. ఎలా వేలం పాట లో సొంతం చేసుకుంటారు. ఇలా ఐతే ఇక మాకు శక్తి వంతమైన ఓటు హక్కు ఎందుకు ఉన్నట్టు.ఎవరో కొందరు మా ఊరి సర్పంచ్ పదవి కి వేలం పాట పాడితే.. అది ఎంతమేరకు సబబు.. ప్రజాస్వామ్యంలో ఈ పద్దతి సమంజసమేనా?” అంటూ.. ఇటీవలే తాజాగా ఓ గ్రామానికి చెందిన యువకులు ఓటు హక్కు కోసం ధర్మాసనం వరకు వెళ్ళేందుకు ధైర్యం చేశారు. వాట్?! ఈస్ దిస్ హ్యాపెనింగ్ సార్. ప్లీజ్ సేవ్ ఔర్ రైట్ ఆఫ్ ఓట్ అంటూ.. అభ్యర్థించారు.



డైలీ రిపోర్ట్ వార్త,

## సంపాదకీయం

"సార్.! ప్రజాస్వామ్యం మరియు ఎన్నికల ప్రక్రియ పై మాకు అపార నమ్మకం, గౌరవం, ఆరాధనా భావం ఉన్నాయి. మా ఊరి సర్పంచ్ పదవి ని ఎవరో.. అలా.. ఎలా వేలం పాట లో సొంతం చేసుకుంటారు. ఇలా ఐతే ఇక మాకు శక్తి వంతమైన ఓటు హక్కు ఎందుకు ఉన్నట్టు.ఎవరో కొందరు మా ఊరి సర్పంచ్ పదవి కి వేలం పాట పాడితే.. అది ఎంతమేరకు సబబు.. ప్రజాస్వామ్యంలో ఈ పద్దతి సమంజసమేనా?!"

అంటూ.. ఇటీవలే తాజాగా ఓ గ్రామానికి చెందిన యువకులు ఓటు హక్కు కోసం ధర్మాసనం వరకు వెళ్ళేందుకు ధైర్యం చేశారు.

వాట్?! ఈస్ దిస్ హ్యాపెనింగ్ సార్. ప్లీజ్ సేవ్ ఔర్ రైట్ ఆఫ్ ఓట్ అంటూ.. ఆర్తి గా..

తమ ఓటు హక్కు కోసం అడిగారు. మేం.. ఓటు వేస్తాం. మా ఓటు కు స్వేచ్ఛ ప్రసాదించరా.. యువరానర్.! అని ప్రార్థించారు. తత్ఫలితంగా ఎక్కడైతే వేలం పాట ద్వారా సర్పంచ్ పదవి ని గద్ద లా ఎగరేసుకుపోదాం అని అనుకున్న వారి ఆశలపై.. ఆ.. వేలం పాట చెల్లదు. సర్పంచ్ పదవి కి ఎన్నికలు జరిపి తీరాల్సిందే అని ధర్మాసనం కుండ బద్దలు కొట్టినట్టు చెప్పింది.

ఇలా.. ఓటు, ఎన్నికలు, ప్రజాస్వామ్యం అనే "శక్తి" వంతమైన ప్రక్రియ ను ఎవరో కొందరు ప్రహసనం చేసే ప్రయత్నం చేయగా.. యువత నమ్మకాన్ని వమ్ము చేయకుండా..

ఓటు నిజంగా.."ఔటు" రా బాబు అని పెద్ద పెద్ద గద్దల దిమ్మ తిరిగి పోయేలా.. న్యాయం, ధర్మం మేం ఉన్నాం.. ఓటు కు ఎన్నిక తో పట్టం కడతాం అని యువత తో పాటు సమాజం లో ని కొందరి ఆశలకు బలం చేకూర్చాయి. నిర్భయంగా నిర్మోహమాటంగా నిస్సంకోచంగా ఓటు వేద్దాం అని వేచి చూస్తున్న వారికి గుండె నిండా భరోసా ను ఇచ్చింది ధర్మాసనం. ఇది కొందరికి కనువిప్పు ఐతే కొందరికి తగిన "బుద్ధి జ్ఞానం" ప్రసాదించింది.

ఓటు ఓ వజ్రాయుధం, ఔటు ఐనా.. పేలదేమో? కానీ ఓటు మాత్రం ప్రభంజనాన్ని మించిన ప్రకంపనలు సృష్టిస్తుందని పలు సందర్భాలలో రుజువైంది. దీని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ప్రవాస ఆంధ్రులు, భారతీయులు ఎక్కడెక్కడి నుండో ఢీల్లికి వచ్చి ఆనక హైదరాబాద్ చెరుకుని తమ తమ స్వగ్రామానికి వస్తున్నారు.ఊరికి వస్తున్నాం అనే ఆనందం కంటే..మన గ్రామాభివృద్ధి కోసం ఓటు వేయడానికి వస్తున్నాం అనే మధురానుభూతి ఉంది.ఎప్పుడో ఏళ్ళ కిందట సర్పంచ్ ఎన్నిక కోసం వేసిన ఓటు మళ్ళీ ఇన్నాళ్లకు.ఆ అవకాశం, ఆ అద్వి"తీయ" అవకాశం. ఖండాంతరాల్లో ఉన్నా ఊరి కోసం ఓటు వేద్దాం అని విచ్చేస్తున్న వారే అధికం.

ఊళ్ళో ఉన్న తమ ఓటు హక్కుకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో చూసి ఊరు మురిసి పోవాలి. ఆప్తులు, ఆత్మీయులకు దూరంగా ఉండి, ఆయా పరిస్థితులవల్ల రాలేని ఎన్ఆర్ఐ లు కూడా ఓటు కోసం ఊరి బాట పట్టడం ఓ పండగ లాంటి




పరిణామం అనే కన్నా.. ఓ అద్భుత చైతన్యమో అనవచ్చు.

ప్రవాసాంధ్రులు నాన్ రెసిడెంట్ ఇండియన్ లు వారంతటవారే.. "ఓటు వేసొద్దాం" అని వస్తున్నారా?! ఇతరుల ఆహ్వానంపై స్వదేశానికి,స్వగ్రామానికి వస్తున్నారా .. అన్న విషయం పక్కన పెడితే.. మనం ఓటు వేయాలి. చూపుడు వేలిపై సిరా గుర్తుతో ఓటరుగా నా జన్మ ధన్యం అవ్వాలి అని ఒకింత సంతోషంతో "ఓటేద్దాం పదా.." అని పోలింగ్ తేదీ కంటే ముందే సొంత గడ్డకు చేరుకుంటున్న చరిత్రను సొంతం చేసుకుంటుంది "ఓటు."

**ఇంత చైతన్యమా..**
**ఏంటి ఈ పరిణామం**
**అని ఊరు విస్తు పోయేలా..**
**ఆయా రాజకీయ పార్టీలు బిత్తర పోయేలా ..**
**మేరా ఓట్ .. మేరా హక్**
**అని తమ చైతన్యం రాజకీయానికి అర్థం అయ్యేలా.. చేస్తున్నారు.. ఓటరు**

ఎవరు ఇన్, ఎవరు ఔట్.. అనే తీర్పును వెలువరించే ఓటరు చుట్టూ ప్రదక్షిణలు చేసేలా వంగి వంగి ఓటరుకు దణ్ణం పెట్టేలా చేస్తోంది ఓటు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అత్యంత శక్తి వంతులు అని నిర్వచించేది "ఓటు."

ఓటును అత్యంత శక్తి వంతమైన గొప్ప ఆయుధంగా.. మార్చుకోనీ, మలచుకునే మార్పు అవసరం అనుకున్నపుడు విజ్ఞతతో, వివేకంతో.. ఆలోచించి ఓటు వేస్తున్నారు.

భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం కలగలిసినా ఓటరుగా మాత్రం ఒక్కటవుతున్నారు. తెలివి, ప్రజ్ఞ , వివేకం ,చైతన్యం, ఆలోచనా శక్తి, "విశ్లేషణాసక్తి" వంటి అస్త్రాలతో ఓటరు విశ్వ రూపం ప్రదర్శిస్తున్నారు.


పోటీలో ఉన్న అభ్యర్థులు పాహిమాం.. పాహిమాం మహాప్రభో.. కరుణించు స్వామి అని అంటూ ఓటరుని వేసుకుంటున్న విషయం ప్రతి ఊళ్ళో గత కొన్ని రోజులుగా విద్యమౌతూనే.. ఉంది. అంటే ఓటు ఎంత శక్తివంతమో వేరుగా చెప్పనక్కర లేదు.అంటే ఓటరు ఎంతో తెలివిగా ఆలోచిస్తూ తమ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటున్నాడు. మనం ఇక్కడ చూడవలసింది ఓటుపై ఓటరుకున్న అవగాహన, విశ్లేషణ.

గ్రామీణ ప్రాంత ఓటర్లు తమ చైతన్యాన్ని కనబరుస్తూ..ఓటునూ అంత తేలిగ్గా తీసుకోవద్దు ఎంతో అప్రమత్తంగా ఉండటం మంచిది అని ఎన్నికల బరిలో ఉన్న ఉద్దండులకు ద్యోతకమవుతోంది..అయ్యింది కూడా. అక్షరాస్యులైతేనేమి, నిరక్షరాశ్యులైతేనేమి తమ తమ అభిప్రాయాలను ఓటు రూపంలో స్పష్టం చేస్తున్నారు. అంత సులభంగా ఉండదు మా, నా ఓటు ప్రభావం అని స్పష్టం చేస్తున్నారు.

ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ఎన్ని ఆశలు పెట్టినా.. విజ్ఞతతో .. మాత్రమే గాక వివేకాన్ని, చైతన్యాన్ని మేళవించి ప్రజలు ఓటు వేస్తున్నారు. ఓటును అంకుశంగానూ మలుస్తున్నారు. తమపై దండయాత్ర చేసే మదపు టేనుగును కూడా ఓటు అనే ఔటుతో నియంత్రిస్తున్నారు.

ఎన్ని సర్వేలు చేసినా.. అంతుపట్టని నాడితో తీర్పునిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటును ప్రభావితం చేసే అంశాలు, అవకాశాలు ఎలా ఉన్నా.. కూసింత వివేకంతోనే ఓటును వేసే వరకు చైతన్యాన్ని కనబరుస్తున్నారు.

ఎన్ని కబుర్లు చెప్పినా.. ఎవరికి ఓటు వేయాలి ఎవరికి పట్టంకట్టాలి అని తమకు కలిగిన అనుభవాల సారంతోనే వేలిపై సిరాచుక్క గర్వంతో మురిసేలా ప్రజాస్వామ్యానికి గర్వకారణం అవుతున్నారు. రాజకీయ పార్టీలు ఎంత తెలివిగా వ్యవహరించినప్పటికీ "ఓటరు మహా తెలివైన వాడు సుమీ"




అని భావించేలా తీర్పునిస్తున్నారు. చక్కటి పరిశీలనాత్మక శక్తితో .. ఊరు, అప్పుడు,ఇప్పుడు జరిగిన, జరుగుతున్న పరిణామాలను సమీకరణాలను అవలోకనం చేసుకుని మరీ ఓటుతో గురిపెట్టి కొడుతున్నారు. చిన్న చిన్న అంశం మొదలు పెద్ద పెద్ద మాటలు..,ఎవరెవరు ఏ యే హామీలు ఇచ్చారు, ఇస్తున్నారు వాటిని ఎలా నిలబెట్టుకున్నారు. ఊరికి ఒరిగిందేమిటి.అని అవలోకనం చేసుకుంటున్నారు.

ఔరా .. ఓటరు ఆలోచిస్తున్నాడు అని తలపండిన నాయకులు సైతం ఓటరు నాడి ఎలా పట్టాలి అని తర్జన భర్జన పడేలా కసరత్తు చేయిస్తున్నారు. అభ్యర్థి ఎవరైతేనేమి ఎవరు ఏమ్ పని చేశారు, ఊరిని ఏమీ ఉద్ధరించారు అన్న కోణం లో ఓటరు మహాశయులు అన్నీ ఆలోచించే మంచి కోసం మార్పుకోసం ఓటు వేస్తున్నారు. అని పరిశీలకులు, ఏలికలు ఎవరైనా ఓ అభిప్రాయానికి వచ్చేలా ప్రజ్ఞను ప్రదర్శిస్తున్నారు తెలివైన ఓటరు. అందుకే ఎన్నికల్లో ఓటర్లను నమ్మించేందుకు ఏ విషయం మాట్లాడాలో, ఏ అంశం తెరపైకి తీసుకురావాలో అర్థంకాక కొందరు ఎన్నికల్లో ఎదురీదాల్సిన పరిస్థితి నెలకొంది.

ఓటు అనేది ప్రతి ఒక్కరూ బాగా ఆలోచించి వేసే దశకు ఇంకా చేరుకోవాల్సివుంది. అయితే ఇంత వరకూ గుంపులను ఎవరు ఎక్కువ ప్రభావితం చేయగలిగితే వారి వైపు గాలివీస్తూ వస్తోంది.. ఈ పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. ఓటు వేసే పండుగ, ఓటర్ కి మార్పు తెచ్చే ఓ పెద్ద పండుగగా పరిణమించింది. ఏదో, ఏదో చెప్పి .. అలా నెట్టుకొద్దాం అని ఆలోచన చేసే వారి దూ..రాలోచన కు చెల్లు చీటి రాసి ఇస్తున్నారు ఓటరు. మొత్తం మీద ఓటరు తన చైతన్యాన్ని ప్రదర్శిస్తూ ఊరి బాగు,ఊళ్ళో సమస్యలను పరిష్కరించడంలో ఆయా వ్యక్తులు చూపే చొరవ, ఆసక్తి, వారి వారి ప్రణాళిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కంకణ బద్ధులైన వారిని, ప్రజల గోడు వినేవారిని ఎన్నుకోవడం ద్వారా ఓటరు విజ్ఞత చూపి, సరైన నాయకులను కలిగిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఓటుతో మీట నొక్కి తన వంతు పాత్ర పోషించగల ఓటరు ముందు చూపుతో సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోగలడని ఆశిద్దాం.



మాచన రఘునందన్
94412 52121

Printed and Published by Bakka Ravinder, On Behalf Daily Report Publications and Broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar, H.No 3-11. Sangareddy District Telangana State, Editor. B.Shirisha, Print code TELTEL2019/082422, Cell: 85019 19707